RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 353 పేజీలు - 08 బుధవారం 12 నవంబర్ 2025

## తాగు నీటి సమస్యరాకుండా చర్యలు

### అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్11:** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ లో రానున్న రోజులలో త్రాగు నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ విభాగం పని తీరుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మంజీర, సింగూరు, గోదావరి పనులపై సమీక్ష చేశారు. భూసేకరణ, పైప్ లైన్ల నిర్మాణం పై అధికారులతో చర్చించారు. ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ, రోడ్లు, భవనాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ నిర్దేశిరచిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సహకరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హైదరాబాద్ వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఊఓఆం కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఖఅఅఈ డాక్టర్ సి. సువర్ణ, రంగారెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్లు, మిషన్ భగీరథ అధికారి కృపాకర్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

### బాంబు దాడి నిందితులను

# వదలబోం

### భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక

### బాధాతప్త హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి



2లో

### ఆ ముగ్గురి కలయికతో

# అద్భుతమైన ప్రగతి

### - ఇకనుంచి అంతా నన్ను మామా అని పిలవండి


### - గుంటూరు జిల్లా పర్యటనలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్




**తొలి అక్షరం/గుంటూరు,నవంబర్ 11:** ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలయిక అద్భుతమని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కొనియాడారు. ఈ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. గుంటూరు జిల్లాలో పర్యటించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా2లో...

## 14 వరకు నేరుగా హాజరు కావాల్సిందే

### - జగన్‌కు సిబిఐ కోర్టు ఆదేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్11:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న పిటిషన్‌పై హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జగన్ అభ్యర్థనపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో వ్యక్తి గత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న మోమోను జగన్ తరఫు న్యాయవాది వెనిక్కి తీసుకున్నారు. కొంత సమయం ఇస్తే వ్యక్తిగతంగా విచారణకు హాజరవుతారని చెప్పారు. ఇందుకోసం వారం రోజులు సమయం ఇవ్వాలని జగన్ తరఫు న్యాయవాది కోరగా.. మిగతా2లో...

# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

- పాడెమోసి ప్రేమ చాటుకున్న సిఎం రేవంత్
- హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళకారులు
- పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం
- ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా..
- పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్11:** అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమ యాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు. అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు మిగతా2లో...



## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అవసరం

### ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్ ఆశాభావం

**తొలి అక్షరం/అమరావతి, నవంబర్ 11:** సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. సెక్యులరిజం రెండు మార్గాల్లో ఉంటుందని, మత విశ్వాసాల రక్షణ, గౌరవం అంశంలో రాజీ ఉండదని ఆయన అన్నారు. మన సనాతన ధర్మం అత్యంత ప్రాచీనమైందని, నాగరికతతో ఆ ధర్మం వర్థిల్లుతున్నదని, ఇలాంటి సమయాల్లో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. తన ఎక్స్ అకౌంట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం ఓ పోస్టు చేశారు. ఆ పోస్టులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా2లో...

### నవీన్ యాదవ్‌కు

# భారీ మెజార్టీ

### ● తిరుగులేని ఆధిక్యంతో కాంగ్రెస్ విజయం ● క్షేత్రస్థాయిలో పరిస్థితులు గమనించాం ● పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ధీమా



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్11:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో...కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ తిరుగులేని ఆధిక్యంతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ జరిగిన తీరు, క్షేత్ర స్థాయిలో తమ పార్టీ కార్యకర్తలు, నాయకులు చెబుతున్న సమాచారం మేరకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు భారీ మెజారిటీ వస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సరళిపై ఆయన స్పందించారు. చాలా ప్రశాంతంగా ఉప ఎన్నిక జరిగిందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తమ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇచ్చినట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టం చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, అభ్యర్థికి మద్దతు ఇచ్చినట్లుగా అక్కడ ఉన్న తమ నాయకుల మిగతా2లో...



## జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

- సాయంత్రం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదు
- క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం
- షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి
- పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్11:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. మిగతా2లో...

### నక్కలగండి పూర్తికాక

# తీవ్ర ఇబ్బందులు

### సాగర్ తలాపున ఉన్నా నీటి గోస తప్పడం లేదు

### నక్కలగండి నిర్వాసితులతో కవిత సమావేశం



**తొలి అక్షరం/నల్గొండ,నవంబర్11:** నాగార్జున సాగర్ ప్రాజెక్టు తల మీద ఉన్నా నల్గొండ జిల్లాలోని కొన్ని మండలాలకు ఇప్పటికీ నీరు అందడంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని నక్కల గండి ప్రాజెక్టు సందర్శించి నిర్వాసితులతో మాట్లాడారు. కేసీఆర్ గత ఉప ఎన్నికల ముందు నెల్లికల్ లిఫ్ట్ పనులు ప్రారంభించినా అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి ఏడాదిలో పూర్తి చేస్తామని లేకుంటే రాజీనామా చేస్తామని వాగ్దానం చేశారని గుర్తుచేశారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నెల్లికల్ లిఫ్ట్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయకపోవడం దారుణమని చెప్పారు. పత్తి రైతులు గత ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్ముకున్నారని.. పత్తి రైతుల కోసం సీసీఐ నిబంధనలు మిగతా2లో...

### జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల

# బెదరింపులు

### మహిళ అని కూడా చూడకుండా హేళన

### ఓటమి భయంతోనే ఆగడాలకు దిగారన్న సునీత




**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్11:** జూబ్లీహిల్స్‌లో ఓటర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించారని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని బెదిరింపులకు దిగుతూ.. మాట వినకపోతే బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అభ్యర్థి అని చూడకుండా బూతులు మాట్లాడతారా అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న రౌడీయిజం భరించలేక మాగంటి సునీత ఉద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ గూండాల బెదిరింపులకు ఓటర్లు భయపడవద్దని సూచించారు. విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. జూబ్లీహిల్స్‌లో మిగతా2లో...

### వరద బాధితులకు ప్రభుత్వం

# తక్షణ సాయం



### రూ.12.99 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్11:** మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలసిందే. ఈ క్రమంలో వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మిగతా2లో...

# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

(మొదటి పేజీ తరువాయి)

అర్పించారు. అందెశ్రీ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అందె శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్టుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా షేక్‌పేట డివిజన్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్ల హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్–లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్–లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. అయినప్పటికీ, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మందకొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో బీఆర్ఎస్ తరపున మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైనట్లు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సునీత వ్యాఖ్యలు సత్యదూరం

- సానుభూతి పొందే ప్రయత్నం
- తిప్పికొట్టిన మంత్రి పొన్నం



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్11:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రశాంతంగా కొనసాగింది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 40.20 శాతం నమోదయ్యింది. తమను పోలింగ్ స్టేషన్ల దగ్గరకు రాకుండా అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ఈ క్రమంలో సునీత వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాజకీయ సానుభూతి ప్రకటనలు కురిపిస్తు న్నారని అన్నారు. సునీత వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ ఉల్లంగించి నట్లేనని అన్నారు పొన్నం. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థి తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు పొన్నం. ప్రజలు తమ ఇష్టానుసారం ఓటు వేసే హక్కు ఉందని.. పోలింగ్ టైంలో స్థానికేతర నేతలు ఉంటే కేసు పెట్టాలని అన్నారు. అయితే.. ఉదయం పోలింగ్ కాస్త నెమ్మదిగా జరిగినా.. గంట గంటకి నెమ్మదిగా ఓటింగ్ శాతం పెరుగుతోంది. మధ్యాహ్నం వచ్చే వరకు పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి వరకు 40.20 శాతం పోలింగ్ నమోదయ్యింది. చివరి రెండు గంటల్లో సాయంత్రం 4 నుంచి 6 వరకు పోలింగ్ శాతం పెరుగుతుందని అధికారుల అంచనా వేస్తున్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతోంది. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉండగా.. 58 మంది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జూబ్లీహిల్స్ లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించారు.

# నక్కలగండి పూర్తికాక తీవ్ర ఇబ్బందులు

(మొదటి పేజీ తరువాయి)

సడలించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో అధికంగా ఉన్న పత్తి రైతుల కష్టాలు జిల్లా మంత్రులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి పక్ష పార్టీ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మునిగిపోయారు తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ హయాంలో రూపకల్పన చేసిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ఆధారంగా నక్కల గండి ప్రాజెక్ట్ కట్టాలని నిర్ణయించారు. 2009లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 545 కోట్లతో ప్రాజెక్ట్ ప్రణాళిక సిద్ధం చేసింది. అప్పటికీ తెలంగాణ ఉద్యమం సాగుతుండటంతో పనులు జరగలేదు. తెలంగాణ వచ్చే వరకు కూడా ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగాయి. తెలంగాణ వచ్చాక 8 కిలోమీటర్ల వరకు టన్నెల్ తవ్వే ప్రయత్నం జరిగింది. కానీ సాంకేతిక కారణాలతో ప్రాజెక్ట్ పనులను ఆపాల్సి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సాంకేతిక లోపాలను పట్టించుకోలేదు. దాంతో పెద్ద ప్రమాదం జరిగి 8 మంది చనిపోయారు. ఇప్పటికి నక్కల గండి సహా మరో రెండు తాండాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. మొథ్యా తాండా ప్రజల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. అసలు ఈ ప్రభుత్వం ఎస్ఎల్ బీసీని ఎప్పుడు పూర్తి చేస్తుందో చెప్పాలి' అని కవిత డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల బెదరింపులు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని మాగంటి సునీత అన్నారు. స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లో తిరుగుతున్నారని తెలిపారు. సురేశ్ యాదవ్ అనే వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు జూబ్లీహిల్స్‌లో ఏం పని అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరగాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ ఏజెంట్లు కూర్చుంటే వాళ్లను కూర్చోనివ్వడం లేదని తెలిపారు.పోలింగ్ బూతుల్లోని టేబుళ్లను బయట పడేస్తున్నారని తెలిపారు. పోలీసులు వారి దగ్గరి టేబుల్స్, చైర్లు లాక్కొని దౌర్జన్యం చేస్తున్నారని మండిపడ్డారు. బిర్యానీల్లో డబ్బులు పెట్టి ఓటర్లకు ఇస్తున్నారని చెప్పారు. బిర్యానీ ప్యాకెట్లను చూసి కూడా పోలీసులు వదిలేస్తున్నారని తెలిపారు. కొన్ని బూత్‌ల్లో రిగ్గింగ్ చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు వీల్‌చైర్స్ కూడా సరిపడేంతగా పెట్టలేదని తెలిపారు. రజియా అనే అమ్మాయి ఇంటికి వెళ్లి దాడులకు దిగుతున్నారని అన్నారు. ఓటింగ్‌కు ఇంకా నాలుగు గంటల సమయం ఉండగా.. దయచేసి ప్రజలంతా బయటకొచ్చి ఓట్లు వేయాలని మాగంటి సునీత కోరారు. జూబ్లీహిల్స్ ఓటర్లు చైతన్యం ప్రదర్శించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని రౌడీరాజ్యంగా మార్చేశారని తెలిపారు. నవీన్ యాదవ్ మనుషులు వచ్చి రేపు నీ సంగతి చెప్తానని నన్నే బెదిరించారని పేర్కొన్నారు. ఇలాంటి రౌడీ రాజ్యాన్ని అడ్డుకోవాలంటే కేసీఆర్ పార్టీని గెలిపించాలని కోరారు. నా భర్త మాగంటి గోపీనాథ్ ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశాడు.. కానీ ఇంత దౌర్జన్యం ఎప్పుడూ చూడలేదని సునీత అన్నారు. 13వ తేదీవరకు ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి.. 14వ తేదీ తర్వాత నేను గెలిచాక అందరి సంగతి చెబుతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

# బాంబు దాడి నిందితులను వదలబోం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 11:** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలిచి వేసిందన్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను. బాధితుల దు:ఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం. కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోడీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# ఆ ముగ్గురి కలయికతో అద్భుతమైన ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

మధ్యప్రదేశ్‌లో ప్రజలు నన్ను మామ అని పిలుస్తారు.. ఇకపై ఏపీ వారికి కూడా నేను మామనే అని వ్యాఖ్యానించారు. గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు వద్ద వాటర్ షెడ్ పథకం కింద రూ.1.20 కోట్లతో చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మొక్కలు నాటారు. బావిలో నుంచి స్వయంగా నీళ్లు తోడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వెంగళాయపాలెం చెరువు పునరుద్ధరణ చూశాక చాలా సంతోషం వేసిందని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. పురాతన చెరువును అత్యాధునికంగా తీర్చిదిద్దారని తెలిపారు. దీనిద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పశువులకు తాగునీరు లభిస్తుందని అన్నారు. మత్స్య సంపద పెంచడానికి, బోటింగ్ సౌకర్యానికి చెరువును ఉపయోగించవచ్చన్నారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఓపెన్ థియేటర్ వంటివి ప్రజలకు ఆనందాన్ని ఆరోగ్యాన్ని పంచుతాయని చెప్పారు. దేశవ్యాప్తంగా ఇదే తరహాలో చెరువుల పునరుద్ధరణ చేస్తానని మాటిచ్చారు. కేంద్రమంత్రి హోదా కంటే కూడా ప్రజలకు సేవ చేయడం కోసమే ఆంధ్రాకు వచ్చానని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ప్రజా సేవను దైవ పూజగా భావిస్తానని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో నన్ను మామ అని అంటారని.. ఇకపై ఏపీ ప్రజలకు కూడా నేను మామనే అని వ్యాఖ్యానించారు.

# 14 వరకు నేరుగా హాజరు కావాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఈనెల 21 వరకు న్యాయస్థానం సమయం ఇచ్చింది. యూరప్ పర్యటనకు వెళితే ఈ నెల 14వరకు కోర్టుకు హాజరు కావాలని గతంలోనే సీబీఐ కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

# సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అవసరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం కోసం ఆ బోర్డు ఉండాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కేవలం యాత్రా స్థలం మాత్రమే కాదు అని, అది పవిత్ర ఆధ్యాత్మిక యాత్రకు కేంద్రమని, తిరుపతి లడ్డూ కేవలం స్వీటు మాత్రమే కాదు అని, అదొక భావోద్వేగం అన్నారు. మన స్నేహితులు, కుటుంబీకులు, దగ్గరవారికి ఆ లడ్డూను ఎంతో ప్రేమతో పంచిపెడుతామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది మనలో ఉన్న సామూహిక నమ్మకానికి, విశ్వాసాన్ని చాటుతుందన్నారు. ప్రతి ఏడాది సగటును 2. 5 కోట్ల మంది భక్తుల తిరుమలను దర్శించుకుంటారని, సనాతన విధానాలు అవలంబిస్తున్న వారి మనోభావాలను దెబ్బతీయాలని చూసినా, లేక హేళన చేసినా, అది కేవలం బాధను మాత్రమే కలిగించదు అని, లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసినట్లు అవుతుందని పవన్ కళ్యాణ్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ఎక్స్‌లో తిరుపతి లడ్డూపై ఓ పత్రిక రాసిన కథనాన్ని రీపోస్టు చేశారు. టీటీడీ లడ్డూ తయారీ కోసం ఉత్తరాఖండ్‌కు చెందిన డెయిరీ సంస్థ నెయ్యి సరఫరాలో అక్రమాలకు పాల్పడినట్లు ఆ కథనం పేర్కొన్నది. ఒక్క పాలచుక్కను కూడా సేకరించని ఆ సంస్థ ఎలా 68 లక్షల కేజీ నెయ్యిని సరఫరా చేసిందని కథనంలో ప్రశ్నించారు. 2019 నుంచి 2024 వరకు ఆ డెయిరీ సంస్థ సుమారు 250 కోట్ల ఖరీదైన నెయ్యిని టీటీడీకి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# నవీన్ యాదవ్‌కు భారీ మెజార్టీ

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా తెలుస్తోందని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మహేశ్ కుమార్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... రెగ్యులర్‌గా పర్యవేక్షిస్తూ అందరికీ సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, మహిళ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగాలతోపాటు సీనియర్ నాయకులు అందరూ ప్రభుత్వ పథకాలను జనంలోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారన్నారు. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండటంతో.. తమ అభ్యర్థికి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. భారీ మెజారిటీతో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# వరద బాధితులకు ప్రభుత్వం తక్షణ సాయం

(మొదటి పేజీ తరువాయి)

పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్లకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు. ‡గా.. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే.

# జీవో 34 తక్షణమే అమలు చేయాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 11:** జీవో 34 తక్షణమే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు వరి కోటి బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2022 డిసెంబర్ రెండు న మహిళా సం 34 ను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వం జీవో 34 ద్వారా మహిళా సంక్షేమ శాఖ మధ్య జిల్లాలో అందుబాటులో చేసి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి అని 2022 డిసెంబర్ రెండవ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వం జీవో ఇచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న అమలు కావడం లేదని, వికలాంగుల సంక్షేమ నిర్వహణ కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ను జిల్లా స్థాయిలో తిరిగి నియమించాలి అని ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గతంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసిన వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి అని గతంలో విడుదల చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. తక్షణమే జీవో 34 అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో వికలాంగుల హక్కుల జాతీయ సమితి కార్యదర్శి గౌరమ్మ, కోశాధికారి సరిత, సారయ్య, నాగలక్ష్మి, యాకయ్య, ఉప్పలయ్య, బిక్షం, పద్మ, మణెమ్మ, కళావతి, వెంకన్న, బుచ్చి రాములు, వీరభద్రం తదితరులు ఉన్నారు.

# అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 11:** అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి హెచ్చరించారు. కేంద్ర హోం శాఖ దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేశారు. అందులో భాగంగా పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రద్దీ ప్రాంతాలైన రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, నెహ్రూ సెంటర్ పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్ బృందం సహకారంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, శాంతి భద్రతలు కాపాడడం పోలీసు విభాగం ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ అరుణ్ కుమార్, టౌన్ అలీం, సిబ్బంది మరియు బాంబ్ స్క్వాడ్ సభ్యులు రామయ్య, యాకయ్య, మురళీ, డాగ్ హ్యాండ్లర్ లు పాల్గొన్నారు.


# ఉచిత గాలికుంటు టీకా వితరణ శిబిరాన్ని తనిఖీ చేసిన జిల్లా పశు వైద్యాధికారి డా. కిరణ్ కుమార్



**పెద్దవంగర నవంబర్ 11(తొలి అక్షరం)** జిల్లా వ్యాప్తంగా గత నెల 15వ తేదీ నుండి , అన్ని రకాల పశువులలో చేపడుతున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా, బొమ్మకల్లు గ్రామం నెహ్రూ తండా లో జరుగుతున్న గాలికుంటు టీకాల శిబిరాన్ని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ సందర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పశువులకు అన్నిటికీ టీకాలు వేయాలని సూచిస్తూ, అదేవిధంగా రైతులు ప్రతి ఒక్కరు కూడా టీకాలు వేయించుకొని ఉత్తమ పశువులకు గాలికుంటు వ్యాధి నుండి కాపాడుకోవాలని, వ్యాధి సోకడం వల్ల వచ్చే ఇబ్బందులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి రాజశేఖర్. పశువైద్యాధికారి సంధ్య. అనిల్. ఎండి హసన్, కార్యాలయ సహాయకులు రైతులు జాటోతు నెహ్రూ నాయక్, దేవ , బానోతు బో జ్య , సోమని, రవి తదితర రైతులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం పట్ల మదర్ డైరీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ బోయిని నాగరాజు సంతాపం

**వారి అకాల మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నాగరాజు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 11:**ప్రముఖ కవి జయ జయహే తెలంగాణ ఉద్యమ గీత రచయిత డా. అందెశ్రీ మరణం పట్ల మదర్ డైరీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ నాగరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటని అన్నారు.అందెశ్రీ మరణంతో శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు బోయిని నాగరాజు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.దివంగత అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మదర్ డైరీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ బోయిని నాగరాజు ప్రార్థించారు.

# తెలంగాణ సాహితీ పురస్కారం అందుకున్న కవయిత్రి తూర్పాటి అన్నమ్మ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 11:**వట్టి కోట ఆళ్వారు స్వామి జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో ఉత్తమ కవితా రచనకు ఆలేరు పట్టణంకి చెందిన కవయిత్రి తూర్పాటి అన్నమ్మ ఆదివారం తెలంగాణ సాహితి పురస్కారాన్ని అందుకున్నారు.నల్గొండలో తెలంగాణ సాహితి నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సాహితివేత్తల చేతులమీదుగా అన్నమ్మ ఈ పురస్కారాన్ని స్వీకరించారు.కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎంఏ తెలుగు చదువుతున్న అన్నమ్మ తెలంగాణ సాహితి పురస్కారాన్ని అందుకున్నందుకు కార్యక్రమంలో పాల్గొన్న కవులు రచయితలు అభినందనలు తెలిపారు.ఇట్టి విషయం తెలిసిన వెంటనే తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్లఐలయ్య కొన్ని అనివార్య కారణాలవల్ల రాలేకపోతున్నందున,ఎమ్మెల్యే ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్ ,వాళ్ళ ఇంటికి వెళ్లి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు,జుకంటి సంపత్,కలకుంట్ల లోకేష్,మోతె తిరుపతి,వానరసి మార్క్, గడ్డమిది సాయినాథ్,పాము శివ, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య విముక్త్ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించిన పంచాయతీ సెక్రెటరీ శ్రవణ్

**● బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలి : ఆశ్రిత ఫౌండేషన్ కార్యకర్త జి కవిత**



**తొలి అక్షరం/మిర్యాలగూడ/ నవంబర్ 11:** వేములపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ లో "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్" " అశ్రీత స్వచ్ఛంధ సంస్థ "ఆధ్వర్యంలో బాల్య వివాహలకు వ్యతిరేకంగా 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా రూపొందించిన "బాల్య విముక్త్ భారత్ " పోస్టర్ పంచాయతీ సెక్రటరీ శ్రావణ్ కుమార్ ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బాల్యా వివాహ "నిరోధక చట్టం 2006 " ప్రకారంగా 18 సంవత్సరాలు అమ్మాయికి, 21 సంవత్సరాలు అబ్బాయికి నిండ కుండా వివాహం చేసినట్లయితే చట్ట ప్రకారం 1లక్ష రూపాయల జరిమానా 2 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు. అలాగే పెళ్ళికి సహకరించే పూజారి, పెళ్లి పెద్దలతో పాటుగా , క్యాటరర్లు, బ్యాండ్ బజావాలాస్, హాల్వాయి, ప్రింటర్లు విరందరూ కూడ నేరం కిందిక పరిగనింప బడతారన్నారు, బాల్య వివాహాలు జరగకుండ సహకరించ వలసిన భాద్యత సమాజం లో ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందని అశ్రీత సంస్థ సామజిక కార్యకర్త జి కవిత తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు పుట్టల మధు, ఉపాధ్యక్షుడు గుడు గుంట్ల కిరణ్, వంశీ, ప్రధాన కార్యదర్శి, సంజయ్, చరణ్, సభ్యులు పాల్గొన్నారు

# గొర్రెలు,మేకలకు ఉచితంగా నట్టల మందులు తాగించాలి

**జీవాలకు మందల వద్ద ఉచితంగా వైద్యం అందించాలి: జిఎంపిఎస్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల మందులు తాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జిఎంపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కర్రె మల్లేష్ డిమాండ్ చేశారు.మంగళవారం యాదగిరిగుట్ట మండల తహాశీల్దారు కార్యాలయం ముందు జిఎంపిఎస్ ఆధ్వర్యంలో గొర్రెల కాపరులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు తాపడంలేదని విమర్శించారు.జీవాలకు మందల వద్ద ఉచితంగా వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. గొర్రెల పెంపకందారులు వేలాది రూపాయలు సొంత డబ్బులు వెచ్చించి,ప్రైవేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేస్తున్నారు. నేటికీ నిరక్షరాస్యులైన వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని కొన్ని మెడికల్ షాపుల యజమానులు నాసిరకం మందులు కట్టపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఫలితంగా నట్టల నివారణ జరగక జీవాల్లో ఉత్పత్తి సామర్థ్యం తగ్గి గొర్లకాపరులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారు.మందుల కొనుగోలు కోసం ప్రభుత్వం టెండర్లు పిలిచినప్పటికీ వాటిలో నట్టల మందులు లేకపోవటం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఇటీవల కేవలం 30శాతం గొర్రెలకు బ్లూటంగ్ వాక్సిన్ చేశారు.నట్టల నివారణ మందులు ఇవ్వకుండా వ్యాక్సినేషన్ చేయటం వల్ల మందులు సరిగ్గా పని చేయక జీవాలు బలహీనపడి చనిపోయావని తెలిపారు.నట్టల నివారణ మందులు త్రాగించిన వారం రోజుల తర్వాత వ్యాక్సినేషన్ చేస్తే ఉపయోగముంటుందని పశు వైద్య నిపుణులు సూచిస్తున్నారు.కానీ ప్రభుత్వం మాత్రం వారి సూచనలు పెడచెవిన పెడుతుంది.అన్ని రకాల మందులకు సరిపడా బడ్జెట్‌ను పెంచాలని,నాణ్యమైన మందులను కొనుగోలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెలు మేకలకు ఉచితంగా ఏడాదికి 4 సార్లు డ్రగ్స్ మార్చి నట్టల మందులను త్రాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ గొర్రెల మేకల పెంపకదారుల సభ్యులు కర్రె మల్లేష్ ,కర్రే చంద్రశేఖర్ మల్లాపురం గొర్రెలు మేకలపెంపకదారుల సభ్యులు మోటే అంజయ్య,కర్రే రాములు, మోటే శ్రీశైలం, కర్రె బిక్షపతి, జెట్ట వెంకటయ్య,కర్రె రాజశేఖర్, కర్రెపుల్లోల సిద్ధులు, కర్రె బీరప్ప, మోటె వెంకటయ్య, మోటే శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 15న జరగనున్న జాతీయ లోక్-అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**రాజీ మార్గమే రాజ మార్గం ! రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు**

**గుండాల మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం తేజం రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 11:**రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చు క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దు కోవడానికి రాజీమార్గమే రాజమార్గం కావున నవంబర్ 15న శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని గుండాల మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తేజం రెడ్డి తెలిపారు. నవనబర్ 15న జరగనున్న జాతీయ లోక్- అదాలత్ ను ఉద్దేశించి ఎస్సై తేజం రెడ్డి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని,అనవసర గొడవలకు,పట్టింపులకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని,మండల వ్యాప్తంగా నమోదైన,చాలా కాలంగా పెండింగ్లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ - అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాజీపడదగిన కేసుల్లో ఇరువర్గాల మధ్య పరస్పర అవగాహనతో పరిష్కారం కనుక్కోవడం వల్ల సమయం, ధనం, శ్రమ ఆదా అవుతుందని తెలిపారు. రాజీ ద్వారా అందరికీ న్యాయం త్వరగా లభిస్తుందని పేర్కొన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాద్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చేసుకోవాలన్నారు.జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని తెలిపారు.

## ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్నను పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్




**తొలి అక్షరం/మరిపెడ నవంబర్ 11:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాలి బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది అని తెలుసుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న ను పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు , ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని,వైద్యుల సూచనల ప్రకారం సమయానుసారం మందులు వాడుతూ విశ్రాంతి తీసుకోవాలని తగు సూచనలు తెలిపారు, వారి వెంట మరిపెడ మున్సిపల్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ రేఖ లలిత వెంకటేశ్వర్లు, వీరబోయిన మురళి, కొక్కు సునీల్, చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులున్నారు

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ నెలికంటి సత్యం.

# నేలకొరిగిన సాహితీ శిఖరం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల కలం నుంచి జాలువారిన కవి అందేశ్రీ పై కవిత. మాయమవుతున్నాడమ్మా మనీషన్నవాడు అంటూ నేటి సమాజ దుస్థితి తెలిపిన నవోదయుడు మనిషి బతుకు చుట్టూ ఉన్న చీకటిని తన గొంతు నుంచి ఆశువుగా వల్లె వేసి పాట రూపంలో పాడిన చైతన్య కారుడు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించి పాడిన తెలంగాణా ఉద్యమ సూర్యుడు తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకమై వెలుగు రేఖలను నింపిన ఉదయతేజుడు తన గెయాలతో జన హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయిన పాటసారి చదువు కుంటెనే కవిత్వం కాదు చదువుకు కవిత్వానికి సంబంధము లేదు అని తెలిపిన బాటసారి మా అందే ఎల్లయ్య మా అందరి గుండెల్లో నీవయ్య.ఆ మహాను భావుని ఆత్మ శాంతించాలని అక్షర అశ్రునయనాలతో నివాళి.

# నూతన ఎంపిఓగా బాధ్యతలు స్వీకరించిన ఎన్ శ్యామ్ కుమార్

**- సన్మానించిన ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్యామ్ కుమార్ కి స్వాగతం పలుకుతూ సన్మానం చేసిన ఎంపీడీఓ జె రాములు నాయక్, హాజరైన పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది మరియు ఈ జి యస్ సిబ్బంది.

# మండల మహిళా సమాఖ్య ప్రత్యేక శిక్షణ సమావేశం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా గ్రామీనాభివృద్ధి సంస్థ సీనియర్ సిఆర్పిల ఆధ్వర్యంలో రెండవరోజు మండల మహిళా సమాఖ్య ప్రత్యేక శిక్షణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల సమాఖ్య,గ్రామ సమాఖ్యలు సమావేశాలు నిర్వహించుకునే విధానంపై ఓబీ బాధ్యతలు సిబ్బంది విధులపై సంఘాల బలోపేతంపై శిక్షణ ఇవ్వడం జరిగింది.సమావేశంలో మండల సమాఖ్య ఏపీఎం జీ నర్సింహ్మా,జిల్లా సమాఖ్య కార్యదర్శి మండల సమాఖ్య అధ్యక్షురాలు రచ్చ పల్లవి,సీసీలు హరిబాబు,కొమురయ్య,సిఆర్పిలు రేణుక,వాణిలు,గ్రామసంఘాల ప్రతినిధులు,మండల సమాఖ్య సీ వో నల్ల చంద్ర స్వామి,అకౌంటెంట్ యాస మానస పాల్గొన్నారు.

# సాగు న్యాయ యాత్ర

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 11:** సాగు న్యాయ యాత్ర భూమి సునీల్ సారథ్యంలో లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చట్టాలను చుట్టాలు చెయ్యడమే లక్ష్యంగా తేదీ:12-11-2025 (బుధవారం) రోజున భువనగిరి, సూర్యా పేట, జనగాం జిల్లాల పరిధిలోని రాయగిరి నుండి - ఆత్మ కూరు(ఎం) - అడ్డగూడూరు - తిరుమలగిరి - కొడకండ్ల - దెవురుప్పల మీదుగా - జనగాం వరకు సాగు న్యాయ యాత్ర చేపట్టనున్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 11:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని కేతపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన చౌగాని లిగోపి- జ్యోతి కుమారుడు యాష్ గౌతమ్ క్రాంతి మొదటి పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అందెశ్రీ ఆకస్మిక మరణ తెలుగు సాహిత్యనికి లోటు

**టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వానరసి నరసింహులు**

**అందెశ్రీ మృతి పై ప్రాగడ సంతాపం**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 11:** తెలంగాణ రాష్ట్ర గీతమైన "జయ జయ హే తెలంగాణ" రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణ వార్త ఎంతో బాధాకరం. తెలంగాణ సాహితీ లోకానికి ఇది తీరని లోటు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన రాసిన గీతం ప్రజలలో చైతన్యాన్ని రగిలించి, అందరినీ ఒక్కతాటి మీదకు తీసుకువచ్చింది. ఆయన సాహితీ కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర గీతంగా "జయ జయ హే తెలంగాణ" ప్రకటించిన రోజున అందెశ్రీ కళ్లలో కనిపించిన ఆనందం, ఉద్వేగ్నత నేటికీ తారసపడుతోంది. సాహితీ వనంలో మహావటవృక్షం కూలిపోయినంత బాధ ఈ రోజు మనందరిదీ. అందెశ్రీ కుటుంబ సభ్యులకు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వానరసి నరసింహులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నారు

# తాప్రా ఆధ్వర్యంలో రిలే దీక్ష

**• అడ్మినిస్ట్రేటివ్ అధికారికి వినతి పత్రం అందజేత**






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 11:** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా సంఘ జిల్లా అధ్య క్షులు కదారు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు ఆధ్వర్యంలో తమ డిమాండ్లు నెరవేర్చాలని కలెక్టరేట్ కార్యాలయంలో ముందు ఒకరోజు రిలే దీక్ష చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మార్చి 2024 అనంతరం ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని,ఈ హెచ్ ఎస్ కార్డులు అన్ని కార్పోరేట్ హాస్పిటల్స్ లో చెల్లుబాటు కావాలని,వైద్య బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3.30 గంటలఎ వరకు"రిలే నిరాహార దీక్ష"చేసి అనంతరం యాదాద్రి కలెక్టరేట్లో సి .జగన్మోహన్ ప్రసాద్ , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కి మెమొరండం అందజేశారు. ఈ నిరాహార దీక్షకు ఉద్యోగస్తుల రాష్ట్ర జేఏసీ వైస్ ప్రెసిడెంట్ మందడి ఉపేందర్ రెడ్డి,టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య,డి.టి.ఎఫ్ అధ్యక్షులు ఎం.సత్తయ్య,పలు సంఘాల నాయకులు మద్దతు తెలిపి ఉపన్యసించారు. ఈ రిలే నిరాహార దీక్షలో సంఘ రాష్ట్ర కమిటి సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.బాలేశ్వర్, యస్.సుధాకర్ రెడ్డి,శ్రవణ్ కుమార్,వై.బుగ్గయ్య,జిట్టా యాదిరెడ్డి,బి.అంబేద్కర్,జి. జయమ్మ,యస్.రాజారాం,జి.జగన్మోహన్,జి. లక్ష్మీనారాయణ,ముత్తయ్య, జిట్టా మాదిరెడ్డి,బుర్రా ఆంజనేయులు,పి ఎలియాస్,ఆర్ మల్లయ్య తదితరుల పాల్గొన్నారు.

# మేజిక్ స్టార్ అవార్డు అందుకున్న కళ్యాణ్

**• ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా జరిగిన ఏపీఎంఏ 41వ మేజిక్ ఫెస్టివల్**




**తొలి అక్షరం/అన్నమయ్య జిల్లా:** ఆంధ్రప్రదేశ్ మెజీషియన్స్ అసోసియేషన్ (ఏపీఎంఏ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాజంపేటలో జరిగిన 41వ మేజిక్ ఫెస్టివల్ 'మాయాలోకం'లో వరంగల్ కు చెందిన ప్రముఖ మెజీషియన్, నేషనల్ అవార్డు విజేత శ్రీరాం కళ్యాణ్ 'మేజిక్ స్టార్' అవార్డుతో పాటు రూ.5,000 నగదు రివార్డును అందుకున్నారు. ఇంద్రజాల రంగంలో విశిష్ట సేవలందిస్తున్న వారికి ప్రముఖ మెజీషియన్ డా. బోస్ ప్రతి యేటా ప్రదానం చేసే ప్రతిష్టాత్మక 'మేజిక్ స్టార్' అవార్డుకు ఈ సంవత్సరం కళ్యాణ్ ను ఎంపిక చేసారు. కార్యక్రమంలో ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించి, అవార్డును, నగదును ప్రదానం చేసారు. మేజిక్ రంగానికి ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డా. బోస్ మాట్లాడుతూ ఇప్పటినుంచి ఆయనను 'మేజిక్ స్టార్ కళ్యాణ్'గా పిలవాలని సూచించారు. అవార్డు స్వీకర్త శ్రీరాం కళ్యాణ్ మాట్లాడుతూ ఈ అవార్డుకు తనను ఎంపిక చేసిన డా. బోస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జె.వి.ఆర్, యు.పి. రాయుడు, డా.ఆర్యల్, డా.రమ్యశ్రీ, రఘుబాబు, విజయభాస్కర్ రెడ్డి, సృజన్ కుమార్ తదితర ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. మేజిక్ కళా రంగానికి సేవ చేయడానికి తన గురువు, సీనియర్ మెజీషియన్ దశరథ్, డా. బీఎస్ఎస్ కుమార్, తోటి మెజీషియన్లు నిరంతరం అందిస్తున్న ప్రోత్సాహం తనకు స్ఫూర్తినిస్తోందని కళ్యాణ్ పేర్కొన్నారు. కాగా ఈ వేడుకలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 200 మంది ఇంద్రజాలికులు పాల్గొన్నారు 20 మంది మెజిషియన్లు ఇంద్రజాల పోటీలో పాల్గొని తమ మాయాజాల ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగాతగా కూడా కళ్యాణ్ వ్యవహరించారు

# రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

**• బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి**

**• బిఆర్ఎస్ గణపురం పట్టణ కమిటీ ఎన్నిక...**

**• బిఆర్ఎస్ గణపురం పట్టణ అధ్యక్షునిగా ఎస్ కె హాఫీజ్**

**తొలి అక్షరం/గణపురం:** గణపురం పట్టణ అధ్యక్షునిగా ఎస్ కె హాఫీజ్ ని ఎన్నుకున్నట్లు పార్టీ స్థానిక ఎన్నికల ఇంచార్జ్ లు ప్రకటించారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షునిగా ఎస్ కె హాఫీజ్ ని, ప్రధాన కారుదర్శిగా వల్లెపు జైపాల్, ఉపాధ్యక్షునిగా తరాల చక్రి ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహా రావు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కొండాపురం మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి,కర్కపల్లి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్,సీనియర్ నాయకులు గంజి జన్నయ్య, పాశికంటి రామకృష్ణ, తంగళ్లపెల్లి వెంకన్న, గాజర్ల చింటూ గౌడ్, మామిండ్ల సాంబయ్య, ఎండి ఇమ్రాన్, మార్క సాయి గౌడ్, వడ్ల యాదగిరి, ఎండి వాజిత్, జయపాల్, జగదీష్, చక్రి, అభి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు హక్కులను సద్వినియోగం చేసుకోవాలి అంటున్న బోస్కో సేవ కేంద్రం






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 11:** పరిపాలన అభివృద్ధిలో మహిళల పాత్ర అనే అంశంపై గ్రామంలోని పురుషులకి మరియు గ్రామ పెద్దలకు హైదరాబాద్ బోస్కో సేవా కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మంగళవారం వంగపల్లి రైతు వేదికలో జరిగిన అవగాహన కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ సోడా బత్తిన అంబేద్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర ఎదుర్కొన్న సమస్యలను తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అంబేద్కర్ మాట్లాడుతూ పరిపాలన అభివృద్ధిలో మహిళలు కూడా పురుషులతో సమానంగా పరిపాలనలో గ్రామాన్ని అభివృద్ధి పరచాలన్నారు. ఈ యొక్క కార్యక్రమాన్ని వీలీడ్ రెండు మండలాల ఇన్చార్జిలు నీడ్ ఎన్జీవో డైరెక్టర్ శ్రీశైలం మరియు ఎస్ ఈ ఎస్ సంస్థ సోమన్న సహాయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వీలీడ్ స్టేట్ కోఆర్డినేటర్ ఏ. శిరీష,నీడ్ ఎన్జీవో డైరెక్టర్ శ్రీశైలం,వి.సోమన్న, రాయిపల్లి,సర్వేపల్లి,తిమ్మాపురం, మహబూబ్ పేట,వంగపల్లి,చిన్న కందుకూరు,గ్రామాల యొక్క పురుషులు,పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా దాన్యం కొనుగోలును వేగవంతం చేసి పూర్తి చేయాలి

**• రైస్ మిల్లులు కోర్రీలు పెట్టి కోతలు విధించి రైతులను నష్టపర్చవద్దు**

**• సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య**




**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 11:** మండల వ్యాప్తంగా దాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతుల సమస్యను పరిష్కరించి, మిల్లర్ల దోపిడీని అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో బల్గురి అంజయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశంలో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత నెల రోజులకు పైగా దాన్యం పోసి కొనుగోలు కాక వాతావరణం సహకరించక ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు అనేక మంది రైతుల దాన్యం కొట్టుకుపోగా, తడిసి మొలకట్టింది. అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి పెట్టుబడి పెట్టి చేతికొచ్చిన పంట కొనకుండా ప్రభుత్వం కాలయాపన చేయడంతో రైతులకు తార్పిన్లు, కూలిల ఖర్చు మీద పడుతుంది. లారీలు, భార్దాని, హమాలీల కొరత లేకుండా వెనువెంటనే దాన్యం కొనుగోలు చేయాలి. రైస్ మిల్లులు కోర్రిలు పెడుతూ కోత విధించటంతో రైతులకు ఎం మిగలక ఇబ్బంది పడుతున్నారని అధికారులు, రైస్ మిల్లు యాజమాన్యాలతో కుమ్మక్కాయి రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదను వెంటనే కొనుగోలును పూర్తి చేసి, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహాచారి, బోయిని ఆనంద్, కందుల హనుమతు,జంపాల అందాలు, రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నేబోయిన విజయభాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ నాయకులు గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, ఆవనగంటి నగేష్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,గంగాదేవి అంజయ్య పాల్గొన్నారు.

# తొర్రూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 11:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం నేత్రాలను సేకరించారు. తొర్రూరు క్లబ్ నుండి 3 వ సారి ఐ బాల్స్ సేకరించారు. మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన తమ్మి రాధమ్మ పరమపదించారు. భర్త వైకుంఠం, కుమారులు తమ్మి రమేష్, తమ్మి రాజకుమార్ నేత్ర దానానికి అంగీకరించి నేత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రామ నరసయ్య, క్లబ్ సభ్యులు నేత్రదానానికి అంగీకరించినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. కూల్ గ్యాట్ డాక్టర్ పి. కిరణ్ కుమార్ నేత్రాలను సేకరించగా అధ్యక్షులు రామ నరసయ్య ఎల్ వి ప్రసాద్ కంటి హాస్పటల్ కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్,పాస్టర్ సెక్రటరీ తమ్మి రమేష్,తమ్మి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పునాది వేసిన చటాన్‌పల్లి జిల్లా స్థాయి గేమ్స్ ఆరంభం

**క్రీడాకారుల భవిష్యత్తు కోసం ఏ విధమైన సహాయానికైనా సిద్ధం. సదర్ శ్రీనివాస్ యాదవ్**

**ఏసీపీ లక్ష్మి నారాయణ,ఏంఈవో లతో కలసి ప్రారంభించిన ప్రిన్సిపాల్ ప్రీతి**







**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 11:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ చటాన్‌పల్లి బాలుర హాస్టల్ ప్రాంగణంలో జిల్లా స్థాయి గేమ్స్, స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభమైంది. మహాత్మా జ్యోతిబా పూలే సోషల్ వెల్ఫేర్ సౌజన్యంతో మూడు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలను ప్రిన్సిపల్ ప్రీతి ఆధ్వర్యంలో ప్రారంభించారు.ప్రధాన అతిథులుగా షాద్నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్, మండల విద్యా వనరుల అధికారి చంద్రశేఖర్, బీసీ సేన జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలకు శుభారంభం చేశారు. అనంతరం విద్యార్థులతో ఆకర్షణీయమైన కవాయితు ప్రదర్శనలు నిర్వహించగా, ఏంఈవో సమక్షంలో ప్రిన్సిపల్ ప్రీతి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు ...క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తాయని, ఆటల్లో గెలుపోటములు సహజమని చెప్పారు. విజేతలుగా నిలిచిన వారు మరింత ముందుకు సాగి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా కృషి చేస్తే తదుపరి విజయాలు సాధ్యమవుతాయని అన్నారు.ప్రధాన అతిథిగా పాల్గొన్న బీసీ సేన జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ...క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసం నేను ఎల్లప్పుడూ సహాయానికి సిద్ధంగా ఉంటాను. ప్రతిభావంతులైన విద్యార్థులు నన్ను సంప్రదించవచ్చు. ఈ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ ప్రీతీ గారిని అభినందిస్తున్నానని అన్నారు.ప్రిన్సిపల్ ప్రీతి మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా 12 కళాశాలలు, 15 పాఠశాలలకు చెందిన 650 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. అండర్-14, అండర్-17 కేటగిరీలలో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, అథ్లెటిక్స్, షాట్‌పుట్ తదితర విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపల్స్, శారీరక విద్యాధికారులు (పీడీలు) పాల్గొని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. క్రీడల ద్వారా జట్టు ఆత్మ, ఆరోగ్యకరమైన పోటీ భావం, క్రమశిక్షణ పెంపొందించడం ఈ స్పోర్ట్స్ మీట్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.పోటీలు విజయవంతంగా సాగి జిల్లాకు కొత్త క్రీడా ప్రతిభావంతులు వెలుగులోకి రావాలని అందరూ ఆకాంక్షించారు.

# కాళేశ్వరం ముక్తీశ్వర ఆలయంలో ఉన్నతాధికారుల ప్రత్యేక దర్శనం





**తొలి అక్షరం/ఘనపురం(నవంబర్12):** జయ శంకర్ భూపాలపల్లి జిల్లాశ్రీ కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి దర్శనం చేసుకున్నారు.వారిని ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ అధికారులు పూర్ణకుంభంతో, మేళతాళ ధ్వనులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అధికారులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.తరువాత ఆలయ అర్చకులు అధికారులకు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేస్తూ ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా అధికారులు ఆలయ నిర్మాణ సౌందర్యం, ఆచారాల పద్ధతి, భక్తుల సౌకర్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, ఆలయ ఈఓ మహేష్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఇసుక వ్యాపారం

**● ఒక్కో ట్రాక్టర్ 6000 నుంచి 8000 ● రామన్నపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు శాపంగా మారిన ఇసుక వ్యాపారులు ● పట్టించుకోని అధికారులు**







**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 11:** రాత్రిపూట ప్రజలకు కంటికి కునుకు లేకుండా సుమారు లక్ష్మాపురం మొదలు శోభనద్రిపురం గ్రామాలకు చెందిన సుమారు 60 నుంచి 70 ఇసుక ట్రాక్టర్లు కొంతమంది అధికారులను వారి గుప్పిట్లో పెట్టుకుని రాత్రి పూట రామన్నపేట ఇతర ప్రాంతాల ప్రజలకు కంటికి కునుకు లేకుండా స్పీడు లిమిట్ అనేది లేకుండా వెళుతూ ఉన్నారుఇందిరమ్మ లబ్ధిదారులకు ఒక్కో ట్రాక్టర్కు 6000 నుంచి 8000 వసూలు చేయడం వలన లబ్ధిదారులు లబోదిబో అంటున్నారు అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఉండడం దేనికి సంకేతంఇస్తుంది రామన్నపేటలో మితిమీరిన ఇసుక వ్యాపారం జరుగుతూ ఉంటే కొంతమంది అధికారులు మాత్రం వారికి కొమ్ముకోవడం దేనికి సంకేతం ఇస్తుంది రామన్నపేట మండల ప్రజలు కోరుతున్నారు.

# కేటీపిపి కాలనీలో ఆధునిక బాస్కెట్ బాల్ కోర్టు ప్రారంభం





**తొలి అక్షరం/ఘనపురం(నవంబర్12):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండల కేంద్రంలో విద్యుత్ కేంద్రం కేటిపిపి కాలనీ డి.ఏ.వి ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన ఆధునిక బాస్కెట్ బాల్ కోర్టును రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, జెన్కో సీఎండీ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు స్వయంగా బాస్కెట్ బాల్ వేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు భావన, మరియు ఆరోగ్య దృక్పథం పెంపొందించడమే ఈ సదుపాయం ఏర్పాటుకు ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి క్రీడల ప్రాధాన్యత ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు.ఆధునిక సదుపాయాలతో కోర్టును నిర్మించినందుకు పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జెన్కో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మయ్య, చీఫ్ ఇంజనీర్ శ్రీప్రకాశ్,డి.ఏ.వి పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాలో తాడిచర్ల-1 కోల్ బ్లాక్ పరిశీలన

**● భూసేకరణ వేగవంతం చేయాలని నవీన్ మిట్టల్ ఆదేశాలు**




**తొలి అక్షరం/ఘనపురం(నవంబర్12):** భూపాలపల్లి తాడిచర్ల-1కోల్ బ్లాక్ ఓపెన్‌కాస్ట్ మైన్‌కు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఆదేశించారు.మంగళవారం ఆయన జెన్కో సీఎండీ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్/ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, కోల్ అండ్ లాజిస్టిక్స్ డైరెక్టర్ నగ్యా తదితర ఉన్నతాధికారులతో కలిసి తాడిచర్ల-1 కోల్ బ్లాక్ ఓపెన్‌కాస్ట్ మైన్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మైనింగ్ కార్యకలాపాలు, ఉత్పత్తి ప్రక్రియ, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ చర్యలు వంటి అంశాలను సమీక్షించారు.కోల్ మైన్ ప్రాంగణంలో యంత్ర పరికరాలు, వాహన పార్కింగ్ ప్రదేశాలు, ఫీడర్ బ్రేకర్‌ను పరిశీలించారు. తదుపరి ఏఎంఆర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో భూసేకరణ పరిహారం పంపిణీ, పునరావాస చర్యలు, భూస్వాముల సంతృప్తి స్థాయి వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, "భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా, న్యాయబద్ధంగా, వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి. పునరావాస చర్యల్లో ఆలస్యం జరగకూడదు" అని అధికారులను ఆదేశించారు.అనంతరం తాడిచర్ల నుండి కెటిపిపి వరకు కన్వేయర్ బెల్ట్ నిర్మాణ పనులు, రవాణామార్గం,భూసేకరణ, దూరభారాలు వంటి అంశాలపై ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు కన్వేయర్ బెల్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, రహదారి మార్గం, భద్రతా చర్యలు, పర్యావరణ అనుమతులు తదితర అంశాలపై వివరాలు సమర్పించారు.నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, "కన్వేయర్ బెల్ట్ నిర్మాణం పూర్తయితే రహదారి రవాణాపై ఒత్తిడి తగ్గి బొగ్గు సరఫరా మరింత సమర్థవంతంగా జరుగుతుంది" అని తెలిపారు.అలాగే, రానున్న రోజుల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.కెటిపిపిలో 28 మెగావాట్ల సోలార్ ప్లాంట్ నిర్మాణానికి తక్షణ చర్యలు చేపట్టాలని కూడా ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో జెన్కో సీఎండీ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, కోల్ డైరెక్టర్ నాగ్యా, విద్యుత్ శాఖ ఈడీ లక్ష్మయ్య, కెటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, ఎస్ఈ ముత్యాలరావు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎస్ఈ మల్హార్ నాయక్, తహసీల్దార్ రవికుమార్, ఏఎంఆర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా మూల సంపత్ గౌడ్ బాధ్యతలు స్వీకరణ




**తొలి అక్షరం/ఘనపురం(నవంబర్12):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి. రమణ ప్రధాన అతిథిగా హాజరై మాట్లాడుతూ ం "కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం, సంఘం కలిసి ముందుకు సాగాలని, ప్రతి కార్మికుడికి న్యాయం జరుగేలా కృషి చేస్తామని" తెలిపారు.సమావేశం అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో కొంపల్లి గ్రామానికి చెందిన మూల సంపత్ గౌడ్‌ను భూపాలపల్లి మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త కమిటీతో పాటు ఇతర పదవులకూ సభ్యులను నియమించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన మూల సంపత్ గౌడ్ మాట్లాడుతూ ం "నా ఎన్నికలో సహకరించిన గౌడ సంఘం నాయకులు, తోటి కల్లుగీత కార్మికులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. కార్మికుల అభివృద్ధి కోసం సంఘం ద్వారా అన్ని విధాలా కృషి చేస్తాను" అని తెలిపారు. స్థానిక నాయకులు, కార్మిక సంఘ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# 13న పట్టుబడిన వాహనాల వేలం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 11:** గుడుంబా సంబంధిత కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 13న వేలం వేయనున్నట్లు తొర్రూరు ఎక్సైజ్ సీఐ బూస అశోక్ తెలిపారు.తొర్రూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలను 13(గురువారం) ఉదయం 8 గంటలకు వేలం వేస్తామని తెలిపారు.వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్ రావు ఆదేశానుసారం సహాయ ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా సూపరింటెండెంట్ సమక్షంలో వేలం వేస్తామని సీఐ అశోక్ తెలిపారు. స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగే ఈ బహిరంగ వేలంలో ఆసక్తి కలవారు ముందస్తుగా 50 శాతం ధరావత్తు చెల్లించి అర్హత కలిగిన గుర్తింపు పత్రాలతో వేలంలో పాల్గొనవచ్చునని వెల్లడించారు

# చిన్న కొర్పోల్ రేషన్ షాపులో నిత్యవసర సరుకుల బ్యాగుల పంపిణీ

**- చేసిన రేషన్ డీలర్ పి, రమాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగపురి చంద్రమొగిలి గౌడ్**



**తొలిఅక్షరం/నెక్కొండ నవంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కొర్పోల్ గ్రామంలోని రేషన్ షాప్ లో నిత్యవసర సరుకులు పంపిణీ కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ల ఫోటోలతో కూడిన బ్యాగులను పంపిణీ చేసిన నెక్కొండ మండల చిన్న కొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగపురి చంద్రమౌళి గౌడ్, కునుసోతు శ్రీనివాస్ , ఆత్మకూరి శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్, చింతల వేణు గోపాల్ గౌడ్, పడాల రాజకుమార్, బొల్లం యాకయ్య, కొయ్యడ ఐలయ్య, కొయ్యడ రాజు, ఆత్మకూరి సతీష్, రోడ్డు తండా చందర్, కరోబార్ పిట్టల రాజ్ కుమార్, ఇండ్ల స్వాతి సతీష్,ఇండ్ల కోమల,ఉమా ఏకామ్రం , కాలనీ వాసులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు




**తొలిఅక్షరం/నెక్కొండ నవంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో విశ్రాంత ఉద్యోగుల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.శరత్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది, సాయి వైశాలి న్యూట్రిషన్ ప్రతినిధులు సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 28 మందికి కంటి పరీక్షలు జరిపి, 12 మందిని శస్త్రచికిత్సకు అర్హులుగా గుర్తించారు.న్యూట్రిషన్ నిర్వాహకురాలు జోష్ణ మాట్లాడుతూ ం "వయోవృద్ధులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించాలి" అని సూచించారు.కంటి టెక్నీషియన్లు నవీన్, హరి నాయక్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాన్ని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ బాధ్యులు గటిక మల్లయ్య (రిటైర్డ్ ఉపాధ్యాయుడు) పర్యవేక్షించారు).

# నెక్కొండ పిహెచ్‌సీని సందర్శించిన ఎంపీడీవో యాసం లావణ్య



**తొలిఅక్షరం/నెక్కొండ నవంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్) ఎంపీడీవో యసం లావణ్య సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి, ఆరోగ్య సేవల అందజేత లో మరింత జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజలకు సమయానికి వైద్యసేవలు అందేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో సూచించారు. పిహెచ్‌సీ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

# నేడు మేడారానికి నలుగురు రాష్ట్ర మంత్రులు రాక




**తొలి అక్షరం/ములుగు నవంబర్ 11 :** మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరు లక్ష్మణ్, కొండా సురేఖ నేడు బుధవారం తాడ్వాయి గల మేడారంను సందర్శించనున్నారు, ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకుంటారు. మహా జాతర ఏర్పాట్లలో భాగంగా జరుగుతున్న పనులను క్షేత్రస్థా యిలో పరిశీలిస్తారు. మధ్యాహ్నం 12గం.కు అధికా రులతో సమీక్ష జరుపుతారు. 2గం.కు హెలికాప్టర్లో తిరుగు ప్రయాణ మవుతారు. మంత్రులు పర్యటనకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

# పర్వతగిరి సీఐ రాజగోపాల్‌కి ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రిక అందజేత




**తొలి అక్షరం/ఘనపురం(నవంబర్12):**గణపురం మండలంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరగబోయే ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, అర్చకులు ముసునూరి నరేష్ ఆధ్వర్యంలో రామాలయం ధర్మకర్తలు జంగిలీ వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు కలిసి పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ బూర రాజగోపాల్ గారికి ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతిష్ఠాపన మహోత్సవం ఆధ్యాత్మిక వైభవంగా, భక్తి భరితంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. భక్త సమాజానికి ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందించే దిశగా మహోత్సవ కార్యక్రమాలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, భటిక స్వామి, మాదాసు మొగిలి గౌడ్, మాదాసు అర్జున గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, మోటపోతుల రాజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో హై అలెర్ట్ బాంబు స్క్వాడ్ తో తనిఖీలు



**తొలి అక్షరం/ములుగు నవంబర్ 11 :**ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటన నేపథ్యంలో ములుగు జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. కేంద్ర భద్రత, నిఘా విభాగం సూచనల మేరకు మంగళవారం సాయంత్రం ప్రపంచ ప్రఖ్యాత రామప్ప దేవాలయం వద్ద బాంబు స్క్వాడ్తో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పోలీసు జాగిలం, మెటల్ డిటెక్టర్ల సహాయంతో పరిసరాలను పరిశీలించారు. పర్యాటకుల రాకపోకలు, అనుమానితుల కదలికలపై నిఘా ఉంచారు

# నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

- దిగ్విజయంగా యూనిటీ మార్చ్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.







**తొలి అక్షరం/ములుగు నవంబర్ 11 :**నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగుజాడలలో ప్రతి ఒక్కరు పయనించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ వరంగల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సర్దార్ వల్లభాయ్పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాదయాత్ర ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025" అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడే ఒక కార్యక్రమం అని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ప్రతీ జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా ఈ రోజు ములుగు జిల్లా కేంద్రం లో నిర్వహించు కోవడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, డి వై ఎస్ ఓ సర్దార్ సింగ్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నామినేటెడ్ సభ్యులు రమేష్ మరియు హరీష్, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఆర్చి నిర్మాణంలో జాప్యం పట్ల కమిషనర్ ఆగ్రహం

**తొలి అక్షరం/ఘనపురం(నవంబర్12):**జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరం గోదావరి మెయిన్ ఘాట్ వద్ద కొనసాగుతున్న ఆర్చి నిర్మాణ పనుల్లో జాప్యం పట్ల దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం ఆలయ అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ "ఇంత అలసత్వమా... చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేయాలని, అప్పటివరకు పనులు పూర్తి కాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రారంభించిన ఆర్చి నిర్మాణం ఇంతవరకు పూర్తి కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ఆలయ అభివృద్ధి పనులు ప్రతిష్ఠాత్మకమైనవని గుర్తుచేశారు. భక్తుల విశ్వాసానికి భంగం కలగకుండా అత్యుత్తమ నాణ్యతతో,పారదర్శకతతో పనులు జరగాలని ఆదేశించారు. అభివృద్ధి పనులపై స్పష్టమైన షెడ్యూల్ సిద్ధం చేయాలని సూచిస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పనుల్లో వేగం, క్రమశిక్షణ, బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. అంతకుముందు రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి సరస్వతి ఘాట్‌ను సందర్శించి, నిర్మాణ పనులను సమీక్షించారు.




# టిఆర్ఎస్ఎంఏ షాద్‌నగర్ కమిటీ అధ్యక్షుడిగా కె. వంశీకృష్ణ ఎన్నిక



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 11:** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (టిఆర్ఎస్ఎంఏ) షాద్‌నగర్ శాఖకు నూతన కమిటీ ఏర్పాటైంది. షాద్‌నగర్ పట్టణంలోని 46 ప్రైవేట్ స్కూల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, సోమవారం జరిగిన సమావేశంలో మేనేజ్‌మెంట్ మరియు ప్రిన్సిపాల్స్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. శ్రీ ఎన్.కె. రాజేంద్ర ప్రసాద్ మరియు శ్రీ డి.వి.ఎన్. స్వామి (రాష్ట్ర సలహాదారు,టిఆర్ఎస్ఎంఏ తెలంగాణ) సమక్షంలో ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. **కొత్తగా ఎన్నికైన టిఆర్ఎస్ఎంఏ షాద్‌నగర్ కమిటీ సభ్యులు** అధ్యక్షుడిగా కె. వంశీ కృష్ణ – కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, ఉపాధ్యక్షుడిగా రిజ్వాన్ – ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్, జనరల్ సెక్రటరీ పి. ఆనంద్ శ్రీ చైతన్య స్కూల్, ట్రెజరర్ స్వాతి రెడ్డి శ్రీ కాకతీయ హై స్కూల్, జాయింట్ సెక్రటరీ భీమ్ శంకర్ – విశ్వశాంతి హై స్కూల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. **ఎగ్జిక్యూటివ్ సభ్యులు** ప్రణీత్ – నవజ్యోతి హై స్కూల్, రాజన్ – ఓంకార్ హై స్కూల్, రవి ప్రకాష్ – వివేకానంద గర్ల్స్ హై స్కూల్, ఈ నూతన కమిటీ షాద్‌నగర్‌లోని ప్రైవేట్ స్కూల్స్ సమస్యలను పరిష్కరించడానికి మరియు విద్యా నాణ్యతను మెరుగుపరచడానికి కృషి చేయనుంది. సమావేశంలో పాల్గొన్న సభ్యులు కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు మరియు విద్యా రంగంలో సానుకూల మార్పుల కోసం సహకరించాలని కోరారు.

# జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను స్మరించిన అధికారులు: అదనపు కలెక్టర్ విజయలక్ష్మి



**తొలి అక్షరం (నవంబర్12) భూపాలపల్లి టౌన్ :**"మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు భారత విద్యా వ్యవస్థకు చిరస్మరణీయ మైనవి"అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంను మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ౮"మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాక, దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా భారత విద్యా వ్యస్థకు బలమైన పునాది వేశారు. ఆయనకు అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ వంటి అనేక భాషలపై ప్రావీణ్యత ఉండేది. హిందూ%–%ముస్లిం ఐక్యతకు ప్రతీకగా ఆల్ బలాగ్ అనే పత్రికను ప్రారంభించి భారత జాతీయతను ప్రోత్సహించారు" అని తెలిపారు. "ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం సమాజంలో బ్రిటిష్ వ్యతిరేక భావాలను పెంపొందించి, స్వాతంత్ర్య సమరంలో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాలు సేవలందించిన ఆయనకు మరణానంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించింది. విద్య స్వాతంత్రానికి రెండో రూపం అని చెప్పిన ఆజాద్ గారి ఆలోచనలు నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, ఆర్ %ఉ% బీ ఈఈ రమేష్, ఏఓ మురళీధర్, పర్యవేక్షకుడు అబ్బాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మృతి తెలుగు సాహిత్యానికి లోటు

- అందెశ్రీకి నివాళులు అర్పించిన బీసీ సేన జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్
- అందెశ్రీ మృతి పై ప్రగాఢ సంతాపం



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 11:** ప్రసిద్ధ రచయిత కవి అందెశ్రీ మృతి తెలుగు సాహిత్య నికి తీరనిలోటని బీసీ సేన జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అందెశ్రీ తన రచనలతో పదాల, మాధుర్యంతో తెలుగు భాషకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. కవి అందెశ్రీ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొంటూ.. జయ జయహే తెలంగాణ గీతంతో కోట్లాది మంది ప్రజలను సకలజనులను ఏకం చేసిన ఘనత అందెశ్రీది అని అన్నారు. ప్రజల మనిషిగా పేదరికం దేనికి అడ్డు కాదని నిరూపించి తన రచనల ద్వారా ఎందరో మన్ననలను చూరగోన్న మహానుభావుడు అందెశ్రీ అని బీసీ సేన జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అందెశ్రీ అందరికీ ఆదర్శమని ఆయన లేని లోటు తీర్చలేనిదని ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు తెలపారు.

# తాశీల్దార్ అవినీతి ఇనుగుర్తిలో భూమి రిజిస్ట్రేషన్లకు 'లంచమే' ఫీజు!

**• రూ. 5 వేలు ఇస్తేనే ఫైల్ కదులుతుంది!**

**కలెక్టర్‌కు యాక్టివ్ పౌరుడి 'సాక్ష్యం'**



**తొలి అక్షరం/ఇనుగుర్తి నవంబర్ 11:** ఇనుగుర్తి మండలం తాశీల్దార్ కార్యాలయంపై వచ్చిన అవినీతి ఆరోపణలు పెను దుమారం రేపుతున్నాయి. సామాన్య ప్రజలు, రైతులు తమ భూమి రిజిస్ట్రేషన్లు మరియు ముఖ్యమైన ప్రభుత్వ పనుల కోసం తాశీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతుంటే, అక్కడ పనులు జరగాలంటే 'లంచం' తప్పనిసరి అనే కొత్త నిబంధన అమలవుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. స్థానిక యాక్టివ్ పౌరుడు నక్ ష్ యాకూబ్ పాషా గారు ఏకంగా జిల్లా కలెక్టర్ మరియు మజిస్టేటకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి, తాశీల్దార్ అవినీతి బాగోతాన్ని బయటపెట్టారు. అవినీతి రారాజు': తాశీల్దార్‌పై కలెక్టర్‌కు డైరెక్ట్ ఫిర్యాదు ఇనుగుర్తి తాశీల్దార్ భూభాగాల వ్యవహారాలు, చెరువుల మధ్యమార్గపు పంపిణీ, మరియు భూభారతి ఇంటర్నెట్ సేవలు వంటి ముఖ్యమైన విభాగాల్లో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారని యాకూబ్ పాషా తన ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యపాన దుకాణాల యజమానుల ద్వారా వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించడం ఈ ఫిర్యాదులో సంచలన అంశం. ఫైల్ కదలికకు '5 వేల' స్పీడ్ మనీ: లంచం ఇవ్వకపోతే అంతే సంగతి! ఈ అవినీతి పర్వంలో అత్యంత దారుణమైన విషయం ఏమిటంటే... భూమికి సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నప్పటికీ, రిజిస్ట్రేషన్ పత్రాలు ముందుకు కదలాలంటే ఫైల్‌కు అదనంగా సుమారు రూ. 5,000/- (ఐదు వేల రూపాయలు) లంచం ఇవ్వాల్సి వస్తోందని ఫిర్యాదుదారు వాపోయారు. ఈ అక్రమ వసూళ్లతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, లంచం ఇవ్వలేని వారికి పనులు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ వ్యవస్థపై నమ్మకం కోల్పోతున్న రైతులు ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకమైన పాలన అందిస్తామని చెబుతుంటే, మరోవైపు ఇనుగుర్తి తాశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు మరియు ఇతర ముఖ్యమైన సేవల్లో అడుగడుగునా అవినీతి రాజ్యమేలుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యమైన భూభారతి ఇంటర్నెట్ ఆధారిత సేవల్లోనూ డబ్బులు గుంజుతున్నారనే ఆరోపణలు రావడంతో, రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోంది మధ్యవర్తుల ద్వారా వసూళ్లు: డబ్బుల ట్రాన్స్ఫర్ ఎలా? తాశీల్దార్ నేరుగా కాకుండా, కొందరు మధ్యవర్తులను (ముఖ్యంగా ఫిర్యాదులో పేర్కొన్నట్లుగా, మద్యపాన దుకాణాల యజమానులను) ఉపయోగించుకుని ఈ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనివల్ల లంచం ఇచ్చేవారికి, తీసుకునేవారికి మధ్య ప్రత్యక్ష సంబంధం లేకుండా జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ 'డర్టీ గేమ్' పై విచారణ జరిగితే అనేక నిజాలు బయటపడే అవకాశం 'కలెక్టర్ కాపాడండి!': శాఖాపరమైన చర్యలకు డిమాండ్ "అవినీతికి పాల్పడుతున్న ఇనుగుర్తి తాశీల్దార్ పై తక్షణమే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా" నక్ ష్ యాకూబ్ పాషా జిల్లా కలెక్టర్ ని కోరారు. వేలాది మంది రైతులు మరియు ప్రజల తరఫున ఈ ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గారు ఈ అంశాన్ని ఎంత త్వరగా సుమోటోగా తీసుకుని, విచారణకు ఆదేశిస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఫిర్యాదుదారు నక్ష్ యాకూబ్ పాషా Cell: 7673968344

# కవి రచయిత అందెశ్రీ మరణం ఎంతో బాధాకరం

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నరసింహులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 11:** తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జనని జయ కేతనం అని మనందరికీ ఆ పాటను పరిచయం చేసిన గొప్ప రచయిత మంచి మనసున్న అటువంటి వ్యక్తి ఎంతో కష్టపడి ఉన్నత శిఖరాలను నిర్వహించిన కవి రచయిత అందెశ్రీ మరణం చాలా బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. మాకందరికీ చాలా బాధాకరమైనటువంటి మహర్షి అందెశ్రీ మీకు శతకోటి జోహార్లు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నరసింహులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నారు.

# సామినేని హంతకులను అరెస్టు చేయాలి

**డీజీపీకి సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకుల వినతి**

**రాజకీయ కక్ష్యలతోనే హత్య**

**ఘటన జరిగి 12 రోజులైనా కేసును ఛేదించటంలో నిర్లక్ష్యం**



**తొలి అక్షరం/ఖమ్మం నవంబర్ 11:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హంతకులను అరెస్ట్ చేయాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి. శివధర్ రెడ్డికి హైదరాబాదులో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. పార్టీకి చెందిన సామినేని రామారావును అక్టోబర్ 31వ తేదీన పాతర్లపాడు గ్రామంలో ఉదయం 5:30 గంటల సమయంలో అతి కిరాతకంగా హత్య చేశారని... ఈ ఘటన జరిగి ఇప్పటికీ 12 రోజులు అవుతున్నా నిందితులను అరెస్టు చేయటంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు. **రాజకీయ కక్షతోనే హత్య** రామారావు బతికి ఉంటే సీపీఐ (ఎం)ను ఓడించటం సాధ్యం కాదని భావించి రాజకీయ కక్షలతోనే ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్రపన్ని హత్య చేశారని ఆరోపించారు. హంతకులను నేను స్వయంగా చూశానని వారి పేర్లతో సహా రామారావు భార్య స్వరాజ్యం పోలీసులకు పిటిషన్ ఇచ్చినా ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయకపోవటాన్ని తప్పు పట్టారు. రామారావు నిస్వార్థ నాయకుడు, వారి స్వగ్రామానికి రెండుసార్లు ఆయన ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికయ్యారని తెలిపారు. రామారావు సతీమణి ఒకసారి గ్రామ సర్పంచ్ గా పనిచేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని పేదలకు తమ సొంత భూమిని ఇండ్ల స్థలాల కోసం పంచిన చరిత్ర రామారావు కుటుంబానికి ఉందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిగా రామారావు సేవలు అందించారని, సీపీఐ (ఎం)లో దాదాపు 50 ఏళ్లుగా కొనసాగుతున్నారని వివరించారు. గత కొంతకాలంగా తన స్వగ్రామం పాతర్లపాడులో ఉంటూ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఇది సహించలేని కాంగ్రెస్ నాయకులు ఆయన ఉంటే రాజకీయంగా తమ మనుగడ సాగదని భావించి, కుట్ర చేసి హత్య చేశారని ఆరోపించారు. ఈ హత్యకు కారణమైన వారందరినీ అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీజీపీకి వినతిపత్రం అందజేశారు.

# క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు

**బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ**

**నూతన జిల్లా కోర్ కమిటీ ఎన్నిక**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 11:** బిసి సేన సంఘంలో ఎవరైనా క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడితే వారిపై వెంటనే చర్యలు తీసుకునేందుకు జిల్లా కోర్ కమిటీని నూతనంగా ఎన్నుకున్నట్లు జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ప్రకటించారు. మంగళవారం షాద్ నగర్ పట్టణంలో బిసి సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ముఖ్య సమావేశానికి పలువురు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కోర్ కమిటీ సభ్యులుగా సదర్ శ్రీనివాస్, మచ్చ పోతుల వరప్రసాద్, ప్యాట జయ, బూషం నరేష్, న్యాయవాది చీపిరి చంద్రశేఖర్, చేన్న బలరాజ్ ఎంపికయ్యారు. సంఘంలో ఎవరైనా క్రమశిక్షణ తప్పితే వారిపై చర్యలు తీసుకున్నందుకు సభ్యులకు పూర్తి అధికారం కలిపిస్తున్నట్లు బర్కత్ కృష్ణ విడుదల చేసిన ప్రకటనలు పేర్కొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రాకేష్ దత్త పాదయాత్ర





**తొలి అక్షరం/ఖమ్మం నవంబర్ 11:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల కై "ఖమ్మం నుంచి హైదరాబాద్" వరకు దాదాపు రెండు వందల యాభై కిలో మీటర్లు పాదయాత్ర కోసం సిద్ధమయ్యారు. ఈ నెల 17 వ తారీకు నుంచి పెండింగ్ లో ఉన్న 8,300 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ తో చేసే పాదయాత్రలో భాగంగా ఖమ్మం వేదికగా బీజేపీ రాష్ట్ర నాయకులు గోంగూర వెంకటేశ్వర్లు, మోత్కూరు నారాయణ రావు చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. బీజేపీ నాయకులు గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... రాష్ట్రంలో డిగ్రీ ఆ పైస్థాయి ప్రైవేటు కాలేజీలు అన్ని మూతపడి ఆ కాలేజీల యాజమాన్యాలు సమ్మెబాట పట్టి చాలా రోజులైందని, ఆ యాజమాన్యాలకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన తొమ్మిది వందల కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ రిలీజ్ చేయమనీ అడుగుతున్నారన్నారు. ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలంటున్నారు, ఇంకా రావలసిన బకాయిలు గురించి ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల భవిష్యత్తు, వారి పరీక్షలు ఇవేవీ ప్రభుత్వానికి పట్టడంలేదన్నారు. ఈ దేశాన్ని నిర్మించేటటువంటి విజ్ఞానాన్ని నేర్పే విద్యాసంస్థలు, అక్కడ నేర్చుకునే విద్యార్థులు గురించి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అవసరం లేదునుకుంటా అని విమర్శించారు. కేవలం తమ స్వార్థం కోసం, తమ అధికారాన్ని కాపాడుకోవడం కోసం మాత్రమే తమకు అవసరమైన వాటిని మాత్రమే పట్టించుకుంటూ పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ దాదాపు 40 శాతం ఉన్నటువంటి యువత ఇలాంటి వాటి గురించి తప్పకుండా ఆలోచించాలని, చాలా మంది పేద విద్యార్థులు మొత్తం ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్ లు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నా పాదయాత్ర చూసి అయిన ప్రభుత్వానికినికి సిగ్గు రావాలని రాకేష్ దత్త పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త, ఖమ్మం బీసీ యువ నాయకులు జక్కుల రాజేష్, పెనుగురి కోటేశ్వరరావు, వినయ్, డాక్టర్ అల్తాఫ్, షేక్ ఏడుకొండలు యువత పాల్గొన్నారు.

# పేదలకు ఆరోగ్య భరోసా..!

**• మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవ**

**• 83 మందికి రూ. 29 లక్షల సహాయం**



**తొలి అక్షరం/ఖమ్మం నవంబర్ 11:** పేద ప్రజల కష్టాలను తీర్చడమే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని నమ్ముతూ... తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వైద్య సహాయం అవసరమైన లబ్ధిదారుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వేగవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంత్రి పొంగులేటి కృషితో పాలేరు నియోజకవర్గానికి ప్రతి నెలా దాదాపు రూ. 1 కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. ఈ నిధులతో నెలకు 400 మందికి పైగా లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. తాజా పంపిణీలో 83 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 29 లక్షల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న పేద ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అందించిన ఈ సహకారం ఎంతో గొప్పదని కృతజ్ఞతలు తెలిపారు.

# పోస్ట్ ఆఫీస్‌ను తనిఖీ చేసిన జిల్లా పోస్టల్ సూపరిండెంట్



**తొలి అక్షరం/ఆళ్లగడ్డ :** పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ను నంద్యాల పోస్టల్ సూపరింటెండెంట్ అప్పలస్వామి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒక సంవత్సర కాలానికి చెందిన అన్నీ రికార్డ్స్ ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఆళ్లగడ్డ సబ్ డివిజన్లోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ తో సమావేశం ఏర్పాటు చేసి ఈ ఆర్థిక సంవత్సరం యొక్క లక్ష్యాన్ని నిర్దేశించారు. ఆళ్లగడ్డ పోస్టల్ ఇన్స్పెక్టర్ రామనాథ్ సబ్ డివిజన్ యొక్క ఘనంకాలని వివరించారు. పోస్ట్ మాస్టర్ గురువయ్య, జాకీర్ హుస్సేన్, కరీముల్లా, గణేష్ , శారద, భాస్కర్ రావు తో పాటు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

## నిర్మాత బెల్లంకొండ సురేశ్‌పై భూకబ్జా కేసు.. ఫిల్మ్‌నగర్‌లో కలకలం



ప్రముఖ టాలీవుడ్ నిర్మాత బెల్లంకొండ సురేశ్‌పై భూకబ్జా ఆరోపణలతో కేసు నమోదైంది. హైదరాబాద్‌లోని ఖరీదైన ఫిల్మ్‌నగర్ ప్రాంతంలో తన ఇంటిని సురేశ్, ఆయన అనుచరులు అక్రమంగా ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ శివ ప్రసాద్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. ఫిల్మ్‌నగర్ రోడ్ నం. 7లో ఉన్న తన ఇంటికి శివ ప్రసాద్ తాళం వేసి, కొంతకాలంగా బంధువుల వద్ద ఉంటున్నారు. ఇదే అదనుగా భావించిన బెల్లంకొండ సురేశ్, తన మనుషులతో కలిసి ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఇంట్లోని ఫర్నిచర్‌తో పాటు ఇతర సామగ్రిని ధ్వంసం చేసి, గోడలను పాడుచేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొన్నాళ్ల తర్వాత ఇంటికి తిరిగి వచ్చిన శివ ప్రసాద్, లోపలి దృశ్యాలు చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ విషయంపై మాట్లాడేందుకు తన సిబ్బందిని బెల్లంకొండ సురేశ్ ఇంటికి పంపగా, అక్కడ తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుందని, వారిపై దాడికి కూడా ప్రయత్నించారని ఆయన వివరించారు. శివ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఫిల్మ్‌నగర్ పోలీసులు.. బెల్లంకొండ సురేశ్‌పై బీఎన్ఎస్ 329(4), 324(5), 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఈ తీవ్ర ఆరోపణలపై బెల్లంకొండ సురేశ్ వైపు నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# 'రాబందు' సినిమా ట్రైలర్ విడుదల చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రీతి నిగమ్, రామ్, భాను ప్రసాద్, సురేశ్ రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న కొత్త చిత్రం 'రాబందు'. జయశేఖర్ కల్లు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ట్రైలర్‌ను తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విడుదల చేశారు. పులిజాల ఫిల్మ్స్ పతాకంపై పులిజాల సురేశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో చిత్ర యూనిట్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి ట్రైలర్‌ను ఆవిష్కరించి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ దర్శకుడు సముద్ర ఒక లిరికల్ సాంగ్‌ను విడుదల చేయగా, నటి ప్రీతి నిగమ్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ వేడుకలో సెన్సార్ బోర్డు సభ్యులు ఉపేంద్ర, రేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు జయశేఖర్ కల్లు మాట్లాడుతూ.. "సమాజంలో జరుగుతున్న కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా భారీ యాక్షన్ నేపథ్యంలో 'రాబందు' చిత్రాన్ని నిర్మించాం. మా సినిమా ట్రైలర్‌ను మంత్రి కోమటిరెడ్డి గారు విడుదల చేయడం చాలా సంతోషంగా ఉంది. నిర్మాత సురేశ్ గారు నాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చారు. సినిమా అద్భుతంగా వచ్చింది. నటీనటులు, సాంకేతిక నిపుణుల సహకారంతోనే ఇది సాధ్యమైంది. త్వరలో విడుదల కానున్న మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరుతున్నాను" అని తెలిపారు. అనంతరం దర్శకుడు సముద్ర మాట్లాడుతూ.. "దర్శకుడు జయశేఖర్ నాకు మంచి స్నేహితుడు. ఇది ఆయనకు నాలుగో సినిమా. 'యానిమల్' సినిమా లాగే



'రాబందు' అనే టైటిల్ చాలా మాస్‌గా, వైలెంట్‌గా ఉంది. టైటిల్‌కు తగ్గట్టే సినిమా కూడా ఉంటుందని ఆశిస్తున్నా. ఈ చిత్రం నటీనటులతో పాటు నిర్మాత, దర్శకుడికి మంచి విజయాన్ని అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. ఆయన వ్యాఖ్యలతో సినిమాపై ఆసక్తి పెరిగింది.



# ఇకపై అలాంటి పాత్రలు చేయను

## : మీనాక్షి చౌదరి

టాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకెళుతున్న యువ హీరోయిన్ మీనాక్షి చౌదరి తన కెరీర్ విషయంలో ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్తులో పిల్లల తల్లిగా కనిపించే పాత్రలు చేయబోనని ఆమె తేల్చి చెప్పారు. 'హిట్ 2' చిత్రంతో భారీ విజయాన్ని అందుకుని, ఆపై 'గుంటూరు కారం'లో మహేశ్ బాబు సరసన మెరిసిన ఈ బ్యూటీ, ప్రస్తుతం ఇండస్ట్రీలో బిజీగా రాణిస్తున్నారు.

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మీనాక్షి, తన సినీ ప్రయాణం గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన 'లక్కీ భాస్కర్' సినిమాలో కథ నచ్చడం వల్లే తల్లి పాత్రలో కనిపించాను. అయితే భవిష్యత్తులో అలాంటి పాత్రలు వస్తే మొహమాటం లేకుండా 'నో' చెబుతాను. నటిగా ఎలాంటి పాత్ర అయినా చేయాలి, కానీ కొన్ని పరిమితులు పెట్టుకోవడం అవసరం" అని ఆమె స్పష్టం చేశారు. సీనియర్ హీరోలతో కలిసి నటించడం తనకు ఇబ్బంది కాదని, దానిని ఒక కొత్త జానర్‌గా భావిస్తానని ఆమె పేర్కొన్నారు.

'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన మీనాక్షి, 'హిట్ 2'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అగ్ర హీరోల సరసన నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్నారు. "చిరంజీవి గారితో చేస్తున్న విశ్వంభర సినిమా నా కెరీర్‌లో ఒక స్పెషల్ చాప్టర్‌గా నిలిచిపోతుందనే నమ్మకం ఉంది" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అలాగే, వెంకటేశ్‌తో కలిసి నటిస్తున్న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా షూటింగ్‌ను కూడా ఎంతో ఆస్వాదించానని తెలిపారు.

తనపై వచ్చే రూమర్ల గురించి కూడా మీనాక్షి స్పందించారు. "నా గురించి ఏదైనా విషయం చెప్పాలంటే నేనే స్వయంగా చెబుతాను. నాకు సోషల్ మీడియా ఉంది. కాబట్టి అనవసరమైన వదంతులను ఎవరూ సృష్టించాల్సిన పనిలేదు" అంటూ పుకార్లకు ఘాటుగా సమాధానమిచ్చారు.

## చై-అఖిల్‌కి ఆ ధైర్యం లేదు: నాగ్



ఆర్జీవీ తెరకెక్కించిన కల్ట్ క్లాసిక్ %-%శివ%-% దాదాపు 36 ఏళ్ల తర్వాత థియేటర్లలో రీరిలీజవుతున్న సంగతి తెలిసిందే. 4కేలో రీమాస్టర్ చేసిన వెర్షన్ ను డాల్బీ సౌండ్ తో సినిమా నవంబర్ 14న విడుదలకు సిద్ధంగా ఉంది. తాజాగా ప్రీమియర్ వీక్షించిన తరవాత దీనికి అద్భుత స్పందనలు వస్తున్నాయని చిత్రబృందం వెల్లడించింది. ప్రత్యేక ప్రీమియర్ వీక్షించిన నాగార్జునకు మూడు ఆసక్తికర ప్రశ్నలు ఎదురయ్యాయి. వీటిలో నాగచైతన్య, అఖిల్ ఈ సినిమాను ఎప్పుడైనా రీమేక్ చేయాలని అనుకున్నారా? అని ప్రశ్నించగానే, అందుకు వారికి ధైర్యం లేదని నాగార్జున నవ్వేసారు. ఈ సినిమాను తనకు ఇచ్చిన ఆర్జీవీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇది లైఫ్ లో ఒకసారి మాత్రమే ఎదురయ్యే అనుభవం. నాన్న (ఏఎన్నార్) గారు ఈ సినిమా చూసిన రెండు రోజుల తర్వాత నన్ను డ్రైవ్ కి తీసుకెళ్లి సినిమా పెద్ద హిట్! అని అన్నారు... అని తెలిపారు. సినిమా చూసాక రకరకాల కామెంట్లు విన్నానని నాగ్ నాటి విషయాలను గుర్తు చేసుకున్నారు. రీమాస్టర్ వెర్షన్ చూసాక మళ్లీ కొత్త సినిమా చూస్తున్నానా? అన్న ఫీలింగ్ కలిగిందని నాగ్ అన్నారు. ఇదే వేదికపై చిత్ర దర్శకుడు ఆర్జీవీకి కొన్ని ఆసక్తికర ప్రశ్నలు ఎదురయ్యాయి. మరోసారి నాగార్జునతో కలిసి పనిచేస్తారా? అని ప్రశ్నించగా.. నేను మరొక సినిమా కోసం నాగార్జునను సంప్రదించాలంటే, హిట్ ఇచ్చిన తర్వాతే అలా చేస్తానని అన్నారు. 90లలో శివ ట్రెండ్ సెట్టర్ మూవీగా నిలవడంలో ఆర్జీవీ దర్శకత్వ ప్రతిభతో పాటు, నాగార్జున, రఘువరణ్ ల నటన, ఇళయరాజా మ్యూజిక్ కలిసొచ్చాయి. తన తొలి సినిమాతోనే ఆర్జీవీ మ్యాజిక్ మొదలైంది. ఈ సినిమాలో సైకిల్ చైన్ సీన్ ని నాగార్జునతో ఎలా చేయించానో ... దానిని ఎలా అంగీకరించాడో ఆశ్చర్యంగా ఉందని ఆర్జీవీ అన్నాడు. శివ చిత్రం నాగార్జునకు అంకితం అని అన్నారు. నేను రాత్రి అనే చిన్న సినిమా చేయాలనుకున్నప్పుడు నాగార్జున కోసం కథ రాయమన్నారు నిర్మాత వెంకట్. అప్పటికి నేను బ్రూస్ లీ %-%రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్%-% చిత్రాన్ని 50వ సారి చూసాను. ఆయనకు అంతటి అభిమానిని.. ఆ సినిమాలో రెస్టారెంట్ బ్యాక్ డ్రాప్ ని శివ కోసం కాలేజీ నేపథ్యంలో ఉపయోగించానని వర్మ తెలిపారు. నా కాలేజీ అనుభవాలన్నిటినీ కలిపి 20నిమిషాల్లోనే వన్ లైన్ తో రెడీ అయ్యానని తెలిపారు.


# చిరంజీవి సినిమాలో ఐటెం సాంగ్..?



మహిళల శరీరాకృతి ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఐదేళ్లకు ఓసారి మార్పులు జరుగుతుంటాయని ప్రముఖ నటి తమన్నా భాటియా పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ఒకే శరీరాకృతితో కనిపించలేమని ఆమె వివరించారు. బరువు తగ్గేందుకు ఇంజెక్షన్లు వాడుతున్నారంటూ తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పదిహేనేళ్ల వయసు నుంచే తాను నటిస్తున్నానని తెలిపారు. అప్పుడు ఎలా ఉన్నానో ఇప్పటికీ అలాగే ఉన్నానని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అయితే, సినిమాల్లోని పాత్రల కోసం ఒక్కోసారి బరువు పెరగడం, మరోసారి తగ్గడం చేయాల్సి వస్తుందని తమన్నా వివరించారు. చిన్న వయసులోనే సినిమాల్లోకి వచ్చానని, కెమెరాతో తన ప్రయాణం సాగుతోందని చెప్పారు. ఇందులో దాచిపెట్టడానికి ఏమీలేదన్నారు.

ఇటీవల కాలంలో తమన్నా స్పెషల్ సాంగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ఆమె నటించిన 'కావాలయ్య', 'డా డా డాస్' వంటి పాటలు షేక్ చేశాయి. ఇప్పుడు అదే జోరుతో చిరంజీవి సినిమాలో కూడా మాస్ ఆడియన్స్‌కు అదిరిపోయే కిక్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. చిరంజీవి లేటెస్ట్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు'లో స్పెషల్ సాంగ్ ఉండనుందని, అందులో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా మెగాస్టార్‌తో కలిసి స్టెప్పులేయనున్నారని సమాచారం.

## ఓటీటీకి 100 కోట్ల సినిమా .. 'డ్యూడ్'



ప్రేమకథలకు యూత్ ఆడియన్స్ సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది. ప్రేమకథలో ఫీల్ ఉండాలే గానీ, వాళ్లు ఆ కంటెంట్ కి కటౌట్ పెట్టేస్తారు. వందల కోట్ల వసూళ్లను ముట్టజెప్పేస్తారు. అలాంటి సినిమాల జాబితాలోనే 'డ్యూడ్' కూడా చేరిపోయింది. ప్రదీప్ రంగనాథన్ .. మమిత బైజు జంటగా నటించిన ఈ సినిమా, అక్టోబర్ 17వ తేదీన థియేటర్లకు వచ్చింది. 35 కోట్లతో నిర్మించిన ఈ సినిమా, చాలా తేలికగా 100 కోట్లను వసూలు చేసి పెట్టింది. కీర్తీశ్వరన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను, కొత్త కోణంలో ఆవిష్కరించారు. కథలోని కొత్త పాయింట్ యూత్ కి ఎక్కేసింది. అలాంటి ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి రావడానికి సిద్ధమవుతోంది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను 'నెట్ ఫ్లిక్స్'వారు దక్కించుకున్నారు. ఈ సినిమాను ఈ నెల 14వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన చేస్తూ పోస్టర్ ను కూడా వదిలారు. హీరో తన మేనమామ కూతురును ప్రేమిస్తాడు. ఆమెను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఆమె మనసులో మరొకరు ఉన్నారని తెలుసుకుంటాడు. వేరే కులానికి చెందిన వ్యక్తితో పెళ్లికి తన మేనమామ ఒప్పుకోడనే విషయం అతనికి తెలుసు. అప్పుడు అతను ఏం చేస్తాడు? ఫలితంగా ఎదురయ్యే పరిణామాలు ఎలా ఉంటాయి? అనేది కథ. ఐదు భాషల్లో ఓటీటీకి వస్తున్న ఈ సినిమాకి, ఈ వైపు నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందనేది చూడాలి